కూరగాయల ధరలు

దిల్‌సుఖ్‌నగర్: సరూర్‌నగర్/వనస్థలిపురం రైతు బజార్‌లలో కూరగాయల ధరల వివరాలు టమాటా రూ.33, వంకాయ రూ.28, బెండ రూ.45, పచ్చిమిర్చి రూ.35, కాకరకాయ రూ.38, బీరకాయ రూ.41, కాలిఫ్లవర్ రూ.18, క్యాబేజీ రూ.13, క్యారెట్ రూ.43, దొండ రూ.35, ఆలుగడ్డ రూ.23, ఉల్లిగడ్డ రూ.24, గోకరకాయ రూ.40, దోసకాయ రూ.18, సొరకాయ రూ.17, పొట్లకాయ రూ.28, అరటికాయ రూ.11, చిక్కుడుకాయ రూ.55, చామగడ్డ రూ.23, మునగ రూ.40, కందగడ్డ రూ.40, బీట్‌రూట్ రూ.21, కీర రూ.18, బీన్స్ రూ.75, క్యాప్సికమ్ రూ.45. ఈ ధరలు మంగళవారం ఉదయం 9 గంటల వరకు వర్తిస్తాయి.

మట్టి విగ్రహాల అందజేత



మట్టి విగ్రహాలు అందజేస్తున్న వాసుదేవరెడ్డి

చంపాపేట: పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులే మేలని వైఆర్‌పీ ఫౌండేషన్ నిర్వాహకులు ఎడ్ల వాసుదేవరెడ్డి అన్నారు. సోమవారం వైఆర్‌పీ ఫౌండేషన్, వైష్ణవీ గ్రూప్ ఆధ్వర్యంలో చంపాపేట డివిజన్ కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ స్వామివారి ఆలయ ప్రాంగణంలో 1200 మంది భక్తులకు జ్యూట్ బ్యాగుల్లో మట్టి గణనాథులు అందజేశారు. ఫౌండేషన్ చైర్మన్ ఎలిశాల రవిప్రసాద్ ఆధ్వర్యంలో ప్రతీ ఏటా 20 వేల గణపతులను భక్తులకు అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో శేషగిరిరావు, వెంకటరెడ్డి, సుమన్‌గౌడ్, భాస్కర్‌రెడ్డి, సుధీర్, నాగ పాల్గొన్నారు.

ఐస్ స్కేటింగ్‌లో సత్తా



సాధించిన పతకాలతో అన్విత్

నాగోలు: ఐస్ స్కేటింగ్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో డెహ్రాడూన్‌లో నిర్వహించిన ఆసియన్ షార్ట్ ట్రాక్ స్పీడ్ స్కేటింగ్ ట్రోఫీ పోటీల్లో నాగోలుకు చెందిన ఎత్తపు అన్విత్(12)రజత పతకం సాధించాడు. దేశానికి ప్రాతినిధ్యం వహిస్తూ 333 మీటర్ల జూనియర్ విభాగంలో రజత పతకం, 500 మీటర్ల జూనియర్ విభాగంలో కాంస్య పతకాన్ని సాధించాడు. సోమవారం నాగోలుకు వచ్చిన అన్విత్‌ను పలువురు అభినందించారు.

నియామకం



చాదర్‌ఘాట్: ఓల్డ్‌మలక్‌పేట రేస్‌కోర్స్ రోడ్డులోని హనుమాన్ దేవాలయం నూతన కార్యవర్గాన్ని నియమించారు, చైర్మన్‌గా దేవులపల్లి నరసింహారావు, సభ్యులుగా లక్ష్మీనరసింహ, జగదీష్, అమర్నాథ్‌గౌడ్, గంటా శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈఓ మార్తాండ, ఇన్‌స్పెక్టర్ కిరణ్‌కుమార్ వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో బాబు శ్రీనివాస్, చౌకి రవికుమార్, బుగడాల సుదర్శన్, నర్సింగ్‌రావు, ఫణిందర్, చుక్కా కృష్ణ పాల్గొన్నారు.

ఉచిత టైలరింగ్ కేంద్రం ప్రారంభం



ఉచిత కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బలాల

చాదర్‌ఘాట్: అజంపురా, ఓల్డ్‌మలక్‌పేట డివిజన్ల బస్తీల్లో సాలార్ ఉచిత టైలరింగ్ కేంద్రంను ఎమ్మెల్యే అహ్మద్ బలాల సోమవారం ప్రారంభించారు. తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కేంద్రాల ద్వారా ఉచితంగా టైలరింగ్ శిక్షణ పొందిన మహిళలకు ఆయన ధ్రువపత్రాలను అందజేశారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాల్లో మహిళలకు జనపనార బ్యాగులను తయారు చేసే శిక్షణను అందిస్తున్నారన్నారు.

హోటల్ ప్రారంభం...

మలక్‌పేట: నిరుద్యోగ యువత స్వయం ఉపాధి పొందుతూ పదిమందికి అవకాశాలు కల్పించడం అభినందనీయమని ఎమ్మెల్యే బలాల అన్నారు. మలక్‌పేటలో కొత్తగా ఏర్పాటు చేసిన పీఆర్ ఎలైట్ హోటల్‌ను సోమవారం ఆయన ప్రారంభించారు. మలక్‌పేట అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు డాక్టర్ కే రామరావు, సత్య విక్రమ్, ప్రేమ్ వీర్, తదితరులు పాల్గొన్నారు.

మట్టి గణపతి.. పర్యావరణ అధిపతి



విక్రయానికి సిద్ధంగా మట్టి వినాయక విగ్రహాలు

- జాగృతి అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో మట్టి విగ్రహాల విక్రయాలు
- రేపు రూ. 1లకే వినాయక ప్రతిమలు



వనస్థలిపురం: గణేష్ నవరాత్రి ఉత్సవాలు సమీపిస్తున్న నేపథ్యంలో బస్తీలు, కాలనీల్లో కోలాహలం కనిపిస్తోంది. సంక్షేమ సంఘాలు, యువజన సంఘాలు, అపార్ట్‌మెంట్లలో గణనాథులను ప్రతిష్ఠించేందుకు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. భారీ, విభిన్న విగ్రహాలు, సినిమా సెట్టింగులను తలపించే మండపాలు, ఇతర ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే పర్యావరణ హితంగా గణపతి ఉత్సవాలను జరుపుకోవాలని వక్తలు, విశ్లేషకులు సూచిస్తున్నారు.

ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్‌తో చెరువులు కలుషితం

కాలనీలలో యువత పెద్ద ఎత్తున ఉత్సవాలను నిర్వహిస్తుంటారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్‌తో తయారైన భారీ గణపతి విగ్రహాలను తమ మండపాలలో ప్రతిష్ఠిస్తుంటారు. అయితే పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్ విగ్రహాలను ప్రతిష్ఠించవద్దని పర్యావరణ ప్రేమికులు సూచిస్తున్నారు. రసాయనిక రంగులతో కూడిన విగ్రహాలను చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేస్తే ఆ నీరు కలుషితం అవుతుంది. ఇప్పటికే చాలా వరకు మార్పు వచ్చిందని, 50 శాతానికి పైగా మండపాలలో మట్టి విగ్రహాలనే ప్రతిష్ఠిస్తున్నారు. నగరంలో అతి పెద్దదైన ఖైరతాబాద్ గణపతిని కూడా మట్టితో చేయించడం శుభ పరిణామమని వారు తెలిపారు.

16 ఏళ్లుగా అలుపెరగని ప్రయత్నం..

గత 16 సంవత్సరాలుగా వనస్థలిపురంలోని జాగృతి అభ్యుదయ సంఘం పర్యావరణ పరిరక్షణకు పాటుపడుతోంది. ప్లాస్టిక్‌పై యుద్ధం ప్రకటించి ప్లాస్టిక్ కవర్లకు బదులు బట్ట సంచులు వాడాలని ప్రజల్లో అవగాహన కలిగిస్తోంది. అలాగే ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్ విగ్రహాలకు బదులు మట్టి విగ్రహాలు ప్రతిష్ఠించాలని అలుపెరుగని ప్రయత్నం చేస్తోంది. జీహెచ్ఎంసీ సహకారంతో ఈస్ట్ జోన్ పరిధిలో 2010లో మొట్టమొదటగా రూ. 1లకే పర్యావరణ గణపతి ప్రతిమల పంపిణీ ప్రారంభించింది.

విభిన్న ఆకృతుల్లో..

చిన్నా, పెద్ద, విభిన్న ఆకృతులలో మట్టి గణపతులను తయారు చేయిస్తూ ఏటేటా ప్రజల వద్దకు తెస్తోంది. వనస్థలిపురంలోని రామాలయం ప్రాంగణం కేంద్రంగా మట్టి విగ్రహాలను అందుబాటు ధరల్లో మండప నిర్వాహకులు, అపార్ట్‌మెంట్ వాసులకు అందజేస్తోంది. తమ వద్ద 6 అంగుళాల నుంచి 6 అడుగుల మట్టి విగ్రహాలు అందుబాటులో ఉన్నాయని సంఘం చైర్మన్ భావన శ్రీనివాస్ తెలిపారు. ప్రతి సంవత్సరం లాగా ఈ నెల 27న వినాయక చవితి సందర్భంగా వనస్థలిపురం గణేష్ దేవాలయం సమీపంలో రూ.1లకే మట్టి గణపతి ప్రతిమలను పంపిణీ చేయనున్నట్లు సంఘం చైర్మన్ భావన శ్రీనివాస్ తెలిపారు.

సబ్సిడీలు అందజేయాలి

మట్టి వినాయక విగ్రహాలను తయారు చేస్తున్న మాకు ఎన్నో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రభుత్వాలు స్పందించి సబ్సిడీలను అందజేయాలి. కోల్‌కత్తా గంగానది నుంచి మట్టిని తీసుకొచ్చి తయారు చేస్తున్నాం. ఎనిమిది అడుగుల ఎత్తు వరకు చేస్తున్నాం.

-నాంపల్లి హనుమంతు, మన్సూరాబాద్ కుమ్మరి సంక్షేమ సంఘం అధ్యక్షుడు

కోల్‌కత్తా కళాకారులతో..

మన్సూరాబాద్: మన్సూరాబాద్ డివిజన్ వినాయక్‌నగర్‌కాలనీలోని శ్రీజయ హనుమాన్ ట్రేడర్స్‌ను ఏర్పాటు చేసిన నాంపల్లి హనుమంతు కలకత్తా కళాకారులతో మట్టి వినాయక విగ్రహాలను తయారు చేస్తున్నాడు. మూడు, నాలుగు నెలలుగా వినాయక విగ్రహాలను వివిధ రూపాల్లో ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతున్నాడు. భక్తులు ముందుగా ఆర్డర్ చేసినట్లయితే వారికి నచ్చిన రూపంలో మట్టి విగ్రహాలను వారికి అందుబాటులో ఉండే ధరతో తయారు చేసి ఇస్తున్నారు. చిన్న విగ్రహాల నుంచి 6 అడుగుల విగ్రహాల వరకు అందుబాటులో ఉన్నాయి. ప్రతిమల తయారికి కలకత్తా గంగానది బంకమట్టి, వాటర్‌కలర్స్‌ను మాత్రమే ఉపయోగిస్తున్నారు.



తుదిమెరుగులు దిద్దుతున్న నాంపల్లి హనుమంతు

మొక్కలు నాటి సంరక్షించాలి



మొక్కలు నాటిన ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

వనస్థలిపురం: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అన్నారు. సోమవారం వనస్థలిపురం డివిజన్ పరిధిలోని ఎఫ్‌సీఐ కాలనీలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాలనీలో వరదనీటి సమస్యపై జోనల్ కమిషనర్‌తో చర్చించగా నిధులు మంజూరయ్యాయని త్వరలోనే పనులు ప్రారంభం అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో జిట్టా రాజశేఖర్‌రెడ్డి, రవికుమార్, శ్రీధర్‌గౌడ్, మధుగౌడ్, సంజయ్ కుమార్, ఆనంద్‌రాజ్ పాల్గొన్నారు.

అవగాహన వాక్...

మలక్‌పేట: జాతీయ కంటి దాతృత్వ పక్షోత్సవాల సందర్భంగా వాసన్ ఐ కేర్ హాస్పిటల్‌లోని వాసన్ ఐ బ్యాంక్, మూసారంబాగ్ బ్రాంచీ ఆధ్వర్యంలో అవగాహన వాక్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కంటి దాతృత్వ ఉద్యమానికి మద్దతుగా ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. నేషనల్ ప్రోగ్రాం ఫర్ కంట్రోల్ ఆఫ్ బ్లైండ్‌నెస్ అండ్ విజువల్ ఇంపైర్‌మెంట్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ కళావతి, అడ్వకేట్ రామ్ కళ్యాణ్, డాక్టర్లు నళినికాంత్, ఉదిత్, అజ్మాని, నయనా, అరవింద్‌కుమార్ పాల్గొన్నారు.

జాతీయ పోటీలకు రాష్ట్ర జట్టు అర్హత



మన్సూరాబాద్: సెప్టెంబర్ 1వ తేదీ నుంచి 10 వరకు గ్వాలియర్‌లో జరగనున్న 9వ జాతీయ వీల్‌చైర్ బాస్కెట్‌బాల్ పోటీలకు తెలంగాణ జట్టు అర్హత సాధించింది. వీల్‌చైర్ బాస్కెట్‌బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, భారత్ స్పోర్ట్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కొయ్యాంబత్తూర్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించిన సౌత్‌జోన్ వీల్‌చైర్ బాస్కెట్‌బాల్ చాంపియన్ షిప్ ట్రోఫీని తెలంగాణ జట్టు దక్కించుకుంది. పోటీల్లో తెలంగాణ జట్టు పాండిచ్చేరి జట్టుపై ఫైనల్లో విజయం సాధించి జాతీయ పోటీలకు అర్హత సాధించిందని జట్టు సభ్యుడు దరవత్ సురేష్ వెల్లడించారు.

మార్వాడీల పాదయాత్ర

దిల్‌సుఖ్‌నగర్: ఆర్‌కేపురం డివిజన్ పరిధి అల్కాపురి కాలనీ పార్కు నుంచి శివరాంపల్లిలోని బాబా రాందేవ్ దేవాలయం వరకు మార్వాడీలు ప్రారంభించిన పాదయాత్రను సోమవారం అల్కాపురికాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు వారణాసి వంశీ, కాంగ్రెస్ నాయకులు ఉపేందర్‌రెడ్డి ప్రారంభించారు. ప్రతి సంవత్సరం బాబా రాందేవ్ దేవాలయంలో మార్వాడీ సమాజంలోని కుటుంబ సభ్యులు పెద్దలు భక్తిశ్రద్ధలతో పాదయాత్ర నిర్వహిస్తారన్నారు. ఈ పాదయాత్రలో అమర్‌చాంద్, కమల్, భీమ్‌సింగ్, పగడాల ఎల్లన్న, మెగా రాజ్, సంసార రామ్, దినేష్, గోపాల్ రెడ్డి, రాంస్వరూప్, మనీష్, నతమాల్ పాల్గొన్నారు.



విద్యార్థులకు కమ్యూనికేషన్ స్కిల్స్ ముఖ్యం



జాబ్‌మేళా ప్రారంభోత్సవంలో ప్రముఖులు

నాగోలు: బ్రాహ్మణ విద్యార్థులు పై చదువులు చదువుకున్నప్పటికీ ఉద్యోగ అవకాశాలు లేకుండా చాలా ఇబ్బందులో ఉన్న నిరుద్యోగులకు జాబ్ మేళాలు ఎంతో దోహదపడతాయని మాజీ ఐఏఎస్ అధికారి డాక్టర్ కేవీ రమణాచారి అన్నారు. తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మునిపల్లే శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాగోలు డివిజన్‌లోని గోటేటి కల్యాణ వేదికలో సోమవారం నిర్వహించిన జాబ్‌మేళాలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు కమ్యూనికేషన్ స్కిల్స్ ముఖ్యమని ఏదో ఒక రంగంలో రాణించేందుకు ప్రయత్నించాలన్నారు. 1500 మంది ఇంటర్వ్యూలో పాల్గొనగా 315 మందికి నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ సురభివాణి దేవి, తెలుగు విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ నిత్యానంద్, ఐఏఎస్ అధికారి దేవసేన, వేణుగోపాలచారి, బసవరాజు శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్, జగన్ మోహన్ శర్మ భాస్కరమూర్తి, రఘునందన్, నాగరాజు శశిధర్, నవీన్ కుమార్, చంద్రమౌళి, పవన్, విజయలక్ష్మి పాల్గొన్నారు.

మద్యం మత్తులో వాహనాలు నడపవద్దు

నాగోలు: మద్యంమత్తులో వాహనాలు నడపరాదని రాచకొండ ట్రాఫిక్ ట్రెనింగ్ ఇన్‌స్పెక్టర్ రాచపుడి అన్నారు. మద్యంతాగి వాహనాలు పడుపుతూ పోలీసులకు పట్టుబడ్డ 244 మందికి సోమవారం వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ.. మద్యంతాగి వాహనాలు నడిపితే ప్రమాదాలు జరిగే మీ కుటుంబ సభ్యులతో పాటు ఇతరుల కుటుంబాలు రోడ్డున పడుతాయన్నారు. మరోసారి పట్టుబడితే జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అమరవర్ధన్ రెడ్డి, అల్లురయ్య, రమేష్, పాల్గొన్నారు.

ప్రణాళికలతో అభివృద్ధి పనులు



కాలనీవాసులతో మాట్లాడుతున్న నర్సింహారెడ్డి

మన్సూరాబాద్: డివిజన్‌లో నెలకొన్న సమస్యల శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తున్నానని మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి స్పష్టం చేశారు. డివిజన్ పరిధి సహారాస్టేట్స్‌కాలనీలో జరుగుతున్న బాక్స్‌టైప్ నాలా పనులను సోమవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. వర్షాల నేపథ్యంలో నీరు నిల్వ ఉండకుండా ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు సాగుతున్నామన్నారు. డ్రైనేజీ మురుగు, వరదనీరు వేర్వేరుగా వెళ్లేలా పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ జానీ, సుదర్శన్‌రెడ్డి, ఆదినారాయణరెడ్డి, రాఘవేందర్, విజయలక్ష్మి పాల్గొన్నారు.

మట్టి ప్రతిమల పంపిణీ

పహాడీషరీఫ్: పర్యావరణానికి హాని చేకూరకుండా మట్టి వినాయక ప్రతిమలను ప్రతిష్ఠించాలని మహేశ్వరం ఏసీపీ జానకీరెడ్డి అన్నారు. వైఆర్‌పీ ఫౌండేషన్ చైర్మన్ యెలిశాల రవిప్రసాద్, వైష్ణోయ్ గ్రూప్ చైర్మన్ ఎడ్ల కృష్ణారెడ్డిల ఆధ్వర్యంలో మామిడిపల్లిలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఏసీపీ ముఖ్య అతిథిగా హాజరై పహాడీషరీఫ్ ఇన్‌స్పెక్టర్ రాఘవేందర్‌రెడ్డితో కలిసి మట్టి ప్రతిమలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎడ్ల వాసుదేవారెడ్డి, ఎడ్ల రఘువీర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్లు యాతం పవన్ కుమార్‌యాదవ్, సుక్క శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకుంటున్న గణనాథుడి గోపురం



బడంగ్‌పేట్: వీరాంజనేయ భక్త సమాజం బడంగ్‌పేట్‌లో ఏర్పాటు చేస్తున్న భారీ గణనాథుడి మండపాన్ని ఈ సారి అరుణాచలం నమూనాలో ఏర్పాట్లు చేస్తున్నారు. ఏర్పాట్లు ఇప్పటికే పూర్తి కావొచ్చాయని భక్త సమాజం అధ్యక్షుడు బాబుల్‌రెడ్డి తెలిపారు. రంగు రంగుల విద్యుత్ లైట్లను బిగించే పనిలో నిర్వాహకులు నిమగ్నమయ్యారు.

గుడిసెవాసులకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి



కలెక్టర్ కార్యాలయం వద్ద గుడిసె వాసులు

మలక్‌పే: గుడిసెవాసులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని దళిత గిరిజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బట్టు దాసురావు, ప్రధాన కార్యదర్శి కొర్ర చందు లాల్‌నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం సలీంనగర్ శ్రీశ్రీ బంజారాకాలనీ గుడిసెవాసులతో కలిసి హైదరాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత 30 ఏళ్ల నుంచి గుడిసెలు వేసుకొని నివాసముంటున్న పేదలకు ఓటర్, రేషన్, ఆధార్ కార్డులు ఉన్నాయని, మూడు దఫాలు సైదాబాద్ మండల రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహించారన్నారు. 131 మందిని అర్హులుగా గుర్తించారని 15 సంవత్సరాలుగా ఈ సమస్య పెండింగ్‌లో ఉందని వినతిలో పేర్కొన్నారు.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి



అధికారులతో చర్చిస్తున్న డీసీ వంశీకృష్ణ

ఎల్‌బీనగర్: వినాయక ఉత్సవాల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఇబ్బందులు లేకుండా చూడాలని ఎల్‌బీనగర్ సర్కిల్-3 డీసీ వంశీకృష్ణ ఆదేశించారు. సోమవారం ఆయన కార్పొరేటర్లు, వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గుంతలుగా మారిన రోడ్లకు మరమ్మతులు చేయాలని అవసమైన చోట రోడ్లు వేయాలన్నారు. విగ్రహాలు తరలించే దారుల్లో అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలని, వీధిలైట్లు వెలిగేలా చూసుకోవాలన్నారు. మండపాలు, బేబీపాండ్లు, చెరువుల వద్ద ఎప్పటికప్పుడు వ్యర్థాలను తొలగించాలని సూచించారు. నిమజ్జనంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు కొప్పుల నర్సింహారెడ్డి, చింతల అరుణ, నవజీవన్‌రెడ్డి, ఇంజినీరింగ్ అధికారులు రమేష్‌బాబు, కనకయ్య, టౌన్ ప్లానింగ్ ఏసీపీ విజయలక్ష్మీ, శానిటేషన్ డీఈ నీలిమ, పోలీస్ అధికారులు తొట్ల మహేష్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, వాటర్ వర్క్స్ అధికారులు రాజగోపాల్, ఇరిగేషన్ అధికారి సతీష్, వైద్యాధికారులు శ్రీవాణి, సుకన్యరెడ్డి, సరస్వతి, అమిత ఫైర్‌అధికారి సైదయ్య పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి



షెడ్డు ప్రారంభోత్సవంలో ఉపేందర్‌రెడ్డి

దిల్‌సుఖ్‌నగర్: మహేశ్వరం నియోజకవర్గం శ్రీరామకృష్ణాపురం కాలనీలోని ఐటీడీఈఎస్ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ వారి కోరిక మేరకు కాంగ్రెస్ నాయకులు మధురఉపేందర్ రెడ్డి తన సొంత డబ్బులతో నిర్మాణం చేసిన షెడ్డును సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐటీడీఈఎస్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ వారు సొసైటీ ప్రాంగణంలో వివిధ కార్యక్రమాల నిర్వహణకు వేదిక ఉన్నా వినియోగించుకునేలా లేదని వేదికకు సమాంతరంగా ఒక షెడ్డునూ నిర్మిస్తే సాంస్కృతిక, సంగీత, ఆధ్యాత్మిక, ప్రసాద వితరణ కార్యక్రమాల కోసం ఉపయోగపడుతుందని తెలుపగా వారి అవసరాలను దృష్టిలో పెట్టుకొని వెంటనే షెడ్డు నిర్మాణం చేయించడం జరిగిందన్నారు, రాబోయే రోజుల్లో కాలనీ సమస్యలు మా దృష్టికి తీసుకొస్తే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాజశ్రీ రామారావు, వెంకటేశ్వర్లు, సన్యాసి రావు, నరహరి రావు, గణేష్ బాబు, ప్రసాద్, భరద్వాజ్, సత్యనారాయణ, శ్రీనివాస్, నారుమంచి, అన్నపూర్ణ, విజయలక్ష్మీ, రాధ, నీలిమ, స్వప్న, అర్చన, సుజాత పాల్గొన్నారు.

రిజర్వేషన్లకు రాజీలేని పోరాటం

రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు



మాట్లాడుతున్న చిరంజీవులు

మన్సూరాబాద్: మహనీయుల స్ఫూర్తితో 42శాతం బీసీ రిజర్వేషన్ల కోసం బీసీ ఇంటలెక్చువల్ ఫోరం రాజీలేని పోరాటం చేస్తుందని చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు పేర్కొన్నారు. నాగోలు డివిజన్ పరిధి బాలాజీనగర్‌కాలనీలోని స్వకులశాలి భవన్‌లో సోమవారం బీసీ ఇంటలెక్చువల్ ఫోరం రంగారెడ్డి జిల్లా సదస్సు, మహనీయుల సంస్మరణ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మహనీయులు చేసిన పోరాటాలతో బీసీలకు కొంతమేర రిజర్వేషన్లు అమలు అవుతున్నాయన్నారు. 375 సంవత్సరాల క్రితమే పోరాడి రాజ్యస్థాపన పరిపాలన చేసిన సర్దార్ సర్వాయి పాపన్న ఆలోచన గొప్పదని కొనియాడారు. వీపీసింగ్ మండల్ కమిషన్‌ను అమలు చేయటంతో బీసీలకు రిజర్వేషన్లు దక్కాయని గుర్తుచేశారు. అగ్రకులాలు జనాభాను మించి రిజర్వేషన్లు అనుభవిస్తున్నారని, బీసీలు ఆర్థికంగా నష్టపోతున్నారని ఆరోపించారు. బీసీలు రాజ్యాధికారం సాధిస్తేనే ఆత్మగౌరవం, అభివృద్ధి జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఒంటెద్దు నరేందర్, డాక్టర్ ఆలేటీ శ్రీనివాస్‌గౌడ్, చామకూర రాజు, కేవిగౌడ్, కర్నాటి మనోహర్‌నేత, నక్క మహేష్‌యాదవ్, బొల్లం ఆంజనేయులు, లింగేష్‌యాదవ్, అశోక్‌గౌడ్ పాల్గొన్నారు.

బైక్‌ల చోరీలకు పాల్పడుతున్న ఇద్దరి రిమాండ్



పోలీసులు అరెస్టు చేసిన నిందితులు, స్వాధీనం చేసుకున్న ద్విచక్ర వాహనాలు

నాగోలు: బైక్‌ల చోరీలకు పాల్పడుతున్న ఇద్దరిని రిమాండ్‌కు తరలించిన ఘటన నాగోలు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ మక్బూల్ జానీ వివరాల ప్రకారం.. నాగోలు బండ్లగూడ ఫత్తులగూడకు చెందిన శివశంకర్‌గౌడ్ ఈ నెల 14న తన ద్విచక్ర వాహనం నాగోలు మమతా నగర్ రోడ్ నెం.6 వద్ద పార్క్‌చేసి వెళ్లి రాత్రి వచ్చేసరికి కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు సీసీ కెమెరాలు పరిశీలించగా పాత నేరస్తులుగా గుర్తించారు. నల్గొండ జిల్లా, మోత్కూర్ గ్రామానికి చెందిన వడ్డేపల్లి చందు(18) గ్రామంలో బ్యాండ్ మాస్టర్ పనిచేస్తున్నాడు. మిర్యాలగూడ చెందిన కన్నెబోయిన జ్ఞానేశ్వర్ అలియాస్ చింటూ(22) హయత్‌నగర్‌లో ఉంటూ వెల్డర్‌గా పనిచేస్తున్నాడు. ఇద్దరు స్నేహితులు. వచ్చే డబ్బులు సరిపోకపోవడంతో దొంగతనాలకు పాల్పడుతున్నారు. సోమవారం చోరీ చేసిన ద్విచక్ర వాహనంపై వెళ్తుండగ పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా చోరీలకు పాల్పడుతున్నట్లు ఒప్పుకున్నారు.

అభివృద్ధికి చిహ్నాలు కాలనీ ముఖద్వారాలు

హుడాకాంప్లెక్స్: అభివృద్ధికి చిహ్నాలు.. కాలనీ ముఖద్వారాలు అని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అన్నారు. సోమవారం మహేశ్వరం నియోజకవర్గం సరూర్‌నగర్ డివిజన్ పరిధిలోని పంజాల అనిల్‌కుమార్‌కాలనీ ప్రధాన రహదారిలో విజయదుర్గ సమేత ఉమా మహేశ్వర స్వామి ఆలయ ముఖ ద్వారాన్ని హైకోర్టు న్యాయమూర్తి వెంకటేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్‌గుప్తాలతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ.. ఆలయాలు ప్రశాంతతకు నిలయాలన్నారు. అనంతరం అర్చకులు కుంబాభిషేకం, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు ఇంటూరి విద్యారెడ్డి, అంకిరెడ్డి, బోయిని మహేందర్ యాదవ్, బేర బాలకిషన్, ఆరుట్ల సురేష్‌కుమార్, బీఆర్ఎస్ నాయకులు పెండ్యాల నర్సింహ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాం నర్సింహాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ముఖద్వారం ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే సబితారెడ్డి, న్యాయమూర్తి వెంకటేశ్వర్‌రెడ్డి